

## చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి

**నల్లగొండ-సెప్టెంబర్ 10(సత్యనిష్ఠ)**

చాకలి ఐలమ్మ 41 వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి కార్మిక విభాగం లేబర్ సెల్ జిల్లా కో కన్వీనర్ మాదగోని నరేందర్ గౌడ్.రజక సంఘం మండల అధ్యక్షులు సత్తయ్య.మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెన్నారెడ్డి.మాల మహానాడు జిల్లా నాయకులు ముచ్చపోతుల నర్సంహ్మ.సైదులు.రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.


# సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

11 శుక్రవారం సెప్టెంబర్ 2026 పేజీలు: 3


## మంచినీటి సమస్య తలెత్తకుండా చర్యలు

- **కట్టంగూర్ సర్పంచ్ ముక్కామల శ్యామల శేఖర్**



**నల్లగొండ -సెప్టెంబర్ 10( సత్యనిష్ఠ):** మండల కేంద్రంలో ప్రజలు మంచినీటి కోసం ఇబ్బందులు పడకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని సర్పంచ్ ముక్కామల శ్యామల శేఖర్ అన్నారు. మండల కేంద్రంలోని చెరువు కట్ట నుంచి కోట మైసమ్మ బజారు వరకు 2.50లక్షల నిధులతో చేపట్టనున్న నూతన పైప్‌లైన్ నిర్మాణానికి గురువారం ఆమె పాలకవర్గ సభ్యులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. గ్రామంలో అవసరమైన చోట్ల నీటి సరఫరాను మెరుగుపరిచేందుకు కృషి చేస్తున్నా మని పేర్కొన్నారు. మండల కేంద్రంలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తానని తెలిపారు. ప్రజలు, యువత గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుండు రాంబాబు వర్డ్ సభ్యులు ఏనుగు సైదులు సుజాత సైదులు ఇతగొని సైదులు శ్రీరామ్ సంధ్య వీరేష్ యార్లగ శశి పల్మరం శ్రీను మైనం ఉమ అంబేద్కర్ ఐతగొని సైదమ్మ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మేడి ఇద్దయ్య మాజీ ఉపసర్పంచ్ అంతటి శ్రీను మేడి విజయ్ బాలేదు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## దళితులు నడిచిన ప్రాంతాన్ని పసుపు నీటితో శుద్ధి చేయడం సరికాదు

- **నల్గొండ జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసిన బోడ స్వామి**



**నలగొండ- సెప్టెంబర్ 10( సత్యనిష్ఠ)**

ఎర్రవెల్లిలోని మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు ఫామ్‌హౌస్ వైపు షెడ్యూల్డ్ కాస్ట్ (దళిత) సమాజానికి చెందిన పలువురు శాంతియుతంగా నిరసన కార్యక్రమం నిర్వహించిన అనంతరం, దళితులు నడిచినట్లు చెప్పబడుతున్న ప్రజా రహదారి/ప్రాంతాన్ని కొంతమంది వ్యక్తులు "మైలైంది/అపవిత్రమైంది" అనే భావనతో పసుపు నీటిని చల్లి "శుద్ధీకరణ కార్యక్రమం" నిర్వహించినట్లు వీడియోలు, ఫోటోలు మరియు సోషల్ మీడియా పోస్టులు వెలుగులోకి వచ్చాయి. ఈ ఘటన దళితుల ఆత్మగౌరవాన్ని, మానవ గౌరవాన్ని కించపరిచే విధంగా ఉందని పేర్కొంటూ నల్గొండ జిల్లా కు చెందిన దళిత నాయకులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కలిసి ఎస్పీ డిపార్ట్మెంట్ తరపున నల్గొండ జిల్లా సూపరిటెండెంట్ ఆఫ్ పోలీస్ కార్యాలయం లో ఎస్పీ గారికి ఫిర్యాదు చేశారు. ఈరోజు 10/09/2026 గురువారం నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ గారికి ఫిర్యాదు అందజేసి, ప్రస్తుతం అందుబాటులో ఉన్న వీడియోలు, ఫోటోలు, సోషల్ మీడియా పోస్టులను పరిశీలించి, కార్యక్రమంలో పాల్గొన్న వ్యక్తులను గుర్తించి సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు.., ఈ ఘటనలో నిజానిజాలను నిర్ధారించి, బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ (అట్రాసిటీస్) చట్టంతో పాటు వర్తించే ఇతర చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ఈ కార్యక్రమంలో పెరికే ఆంజనేయులు , పెరికే హరిప్రసాద్, రెడపాక విజయ్ కుమార్, శ్యాం కుమార్, వెంకటరత్నం , అంజయ్య, యాదయ్య ,సునీల్ , శేఖర్, మహేష్ సుభాష్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

## చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

**ఏఎంసి చైర్ పర్సన్ తిరుపతమ్మ సుధీర్**



**కోదాడ-సెప్టెంబర్ 10 (సత్యనిష్ఠ)** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. గురువారం నడిగూడెం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యం లో మండల విద్యాధికారి వనం సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించిన మండల స్థాయి అండర్ 14 అండర్ 17 క్రీడా పోటీల ప్రారంభ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడు తూ తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం క్రీడల కు అధికంగా నిధుల ను కేటాయిస్తూ గ్రామీణ క్రీడాకారుల ను ప్రోత్స హించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు ఎంపికై మన మండలాని కి పేరు ప్రఖ్యాతలు తేవాలని క్రీడాకారుల ను కోరారు. రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ల సహకారం తో క్రీడాకారుల ను ప్రోత్స హించేందుకు కృషి చేస్తా మన్నారు. ఈ సందర్భంగా మొదటగా క్రీడా ప్రముఖుడు హాకి క్రీడాకారుడు ధ్యాన్ చంద్ చిత్ర పటానికి, పాఠశాల దాత శ్రీ కొల్లు పాపయ్య చౌదరి విగ్రహానికి పూల మాల లేసి నివాళులర్పించారు. అనంతరం ఎస్ఐ తేజస్విని, సర్పంచ్ దున్నా శ్రీనివాసుల తో కలిసి క్రీడా జ్యోతి ని వెలిగించి పోటీల ను ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ఎంపీఓ ఆంజనేయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఘు శ్రీదేవి, క్రీడా పోటీల నిర్వాహక కన్వీనర్ పిడి నవీన్, వివిధ పాఠశాల ల వ్యాయామ ఉపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి ఉత్సవాలు



**మర్రిగూడ- సత్య నిష్ఠ**

మర్రిగూడ మండల కేంద్రంలో మండల రజక సంఘం ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో భూమి, భుక్తి, విముక్తి కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ ధైర్యసాహసాలు, పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. పేదలు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడ మండల రజక సంఘం అధ్యక్షులు కోలుకులపల్లి యాదయ్య, మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ వెంకటం పేట బాలయ్య, పిఏసిఎస్ డైరెక్టర్ మాడెలయ్య, గుడి చైర్మన్ పగడాల లింగయ్య, వార్డు మెంబర్లు వెంకటంపేట మాధవి, సిలువేరు కల్పన, సిలువేరు రఘు, సర్పంచులు లపంగి నర్సింహా, శిరసవాడ బిక్షం, మాజీ సర్పంచ్ మాస శేఖర్, ఎలిమినేటి సత్తిరెడ్డి, బోయపల్లి యాదయ్య, జిల్లా తిరుమలేష్, పగడాల యాదయ్య, సిలువేరు యాదయ్య, ఎండీ. యాసిన్, ఎల్వి శర్మ, గ్యార యాదయ్య, సిర్పంగి శ్రీను, పుప్పాల యాదయ్య, వెంకటంపేట శేఖర్, పగడాల నాగేష్, పగిళ్ల వంశీ, పగడాల తిరుమలేష్, పగడాల పెద్ద అంజయ్య, వెంకటంపేట ఆంజనేయులు, ముషరాజు బన్నీ, పగడాల ఎల్లేష్, పగడాల మధు, వెంకటంపేట దశరథ, పగిళ్ల లింగస్వామి,తదితరులు పాల్గొన్నారు..

# లైసెన్స్ సర్వేయర్ల సమస్యలను పరిష్కరించాలి

- ఎమ్మెల్యే ద్వారా రెవెన్యూ మంత్రి దృష్టికి తీసుకెళ్తా.
- మొక్క బిక్షపతి మండల పార్టీ అధ్యక్షులు.



**కోదాడ - సెప్టెంబర్ 10, (సత్యనిష్ట)** భూ భారతి రీ-సర్వే అవగాహన సదస్సులో భాగంగా లైసెన్స్ సర్వేయర్లు తమ సమస్యలను పరిష్క రించాలని కోరుతూ నడిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొక్క బిక్షపతి కి గురువారం వినతి పత్రం అందజేశారు. కమిషన్ విధానాన్ని రద్దు చేసి, నెలకు రూ.30 వేల గౌరవ వేతనం తో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. తమ సమస్యల ను ఎమ్మెల్యే ద్వారా రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని సూర్యా పేట జిల్లా ఎల్ఎస్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సోను సాహెబ్, లైసెన్స్ సర్వేయర్లు విజ్ఞప్తి చేశారు. దీనిపై బిక్షపతి సానుకూలంగా స్పందిస్తూ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# నిలిపివేసిన రైల్వే పాసును పునరుద్ధరించాలి : వైవి



**కోదాడ- సెప్టెంబర్ 10 (సత్యనిష్ట)** కేంద్ర ప్రభుత్వం కరోనా సమయము లో జర్నలిస్టుల కు రాయితీ పై ఇస్తున్న పాసు లను నిలిపి వేయడంతో ఫోర్త్‌ఎస్టేట్ రంగం లో ఉన్న జర్నలిస్టులు అనేక అవస్థలు పడు తున్నారని, ఇప్పటి కైనా నిలిపి వేసిన రైల్వే పాసు లను పునరుద్ధ రించాలని ప్రోగ్రెసివ్ జర్నలిస్టు అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఏనుగుల వీరాంజనేయులు డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన నడిగూడెంలో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రాక ముందు అనేక సంఘాలకు, వివిధ వృత్తి సంఘాలకు చెందిన సామాజిక వర్గాలకు అన్ని వర్గాల తో పాటు విలేకరులకు కూడా అనేక వాగ్దానాలు చేశారు, నేటికీ అమలుకు నోచుకోక అన్ని వర్గాలు కూడా కాంగ్రెస్ పార్టీ మరియు ప్రజా పాలన ప్రభుత్వా నిర్ణయానికి ఎదురు చూస్తున్నారని తక్షణమే వివిధ రంగాల చెందిన వివిధ సంఘాలకు, ముఖ్యంగా జర్నలిస్టుల చెందిన వారికి హామీలను అమలు చేయాలని కోరారు.


# సాయుధ పోరాట నిప్పు రవ్వ కామ్రేడ్ ఐలమ్మ:ములకలపల్లి రాములు




**కోదాడ - సెప్టెంబర్ 10 (సత్యనిష్ట)** దొరలు భూస్వాల్ని ఎదిరించి తమ హక్కుల కోసం పోరాడిన వీర నారీమణి చిట్యాల ఐలమ్మ అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు అన్నారు. గురువారం కోదాడ పట్టణం లోని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఐలమ్మ 41వ వర్ధంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడు తూ నాడు తెలంగాణ లో దున్నే వానికి భూమి కావాలని వెట్టిచాకిరీ రద్దు కావాలని నైజాం నవాబ్ గద్దె దిగాలని సాగిన మహాత్ర రైతాంగ సాయుధ పోరాటంలో ఐలమ్మ సాగించిన పోరాటం మట్టి మనుషులచే బంధుకు చేపట్టి విసునూరు రామ చంద్రారెడ్డి కి ముచ్చెమటలు పట్టించిన వీర వనిత చాకలి ఐలమ్మని ఆయన అన్నారు. నాడు సాగిన భూ పోరాటం స్ఫూర్తి తో పాలక వర్గాలు భూ సంస్కరణల చట్టాలు తెచ్చి పేదలకు భూములు పంచిన చరిత్ర ఆ పోరాటానికి ఉన్నది అని ఆయన అన్నారు. కానీ కొందరు మిత వాదులు సాయుధ రైతాంగ పోరాటాన్ని మత ప్రాతి పదికన జరిగిందని ఆ పోరాటన్ని వక్రీకరిస్తున్నా రని వారికి బుద్ధి చెప్పాలని ఆయన పిలుపు నిచ్చారు. రానున్న కాలంలో తెలంగాణ రాష్ట్రంలో ఐలమ్మ స్ఫూర్తితో భూ పోరాటాల కు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. భూమి ఆత్మ గౌర సమస్యని పేదలందరి కీ భూమి పంపిణీ చేసినప్పుడే పేదరికం నిర్మూ లించ బడుతుందని అన్నారు. ఈ యొక్క కార్యక్రమం లో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, సిపిఎం సీనియర్ నాయకులు జుట్టుకొండ బసవయ్య, పట్టణ కార్యదర్శి ఎం ముత్యాలు, పట్టణ కమిటీ సభ్యులు జి మరియన్న, షేక్ రెహమాన్, జంగపల్లి శ్రీను, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జంగపల్లి సాయి, శరభంద రెడ్డి, రాంబాబు, శ్రీనివాస్, సత్తిరెడ్డి, ఉపేందర్, ఏసోబు, తదితరులు పాల్గొన్నారు. నడిగూడెం మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ రజక సంఘం రాష్ట్ర నాయకులు పోరాట్ల శ్రీనివాస్ వైస్ ఎంపీపీ ఆధ్వర్యం లో నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో పండ్ల తోటల సంఘం మాజీ రాష్ట్ర నాయకులు ఏనుగుల వీరాంజనేయులు చాకలి ఐలమ్మ అభిమాని తంగేళ్ల లింగయ్య, తంగేళ్ళ సైదులు, కొరట్ల వినయ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# గొల్ల గుప్ప ఘటనపై స్పందించిన జాతీయ షెడ్యూల్ తెగల కమీషన్

- **15 రోజుల్లో నివేదిక ఇవ్వాలని నోటీసులు**
- **గౌరీదేవిపేట పీహెచ్‌సీ డాక్టర్ నిర్లక్ష్యమే గొల్లగుప్ప ఘోరానికి కారణం:**
- **ఘటన జరిగి ఇన్ని రోజులైనా దోషులపై చర్యలేవి?**
- **జిల్లా కలెక్టర్ శ్వేతపత్రం విడుదల చేయాలి**
- **హైకోర్టును ఆశ్రయిస్తామని కుంజ శ్రీను హెచ్చరికలి**



**విఆర్ పురం-సత్యనిష్ఠ**

పోలవరం జిల్లా ఎటపాక మండలం గొల్లగుప్ప గ్రామంలో మలేరియా మాత్రలు వికటించి 7 సంవత్సరాల ఆదివాసీ బాలిక (మాడవి జమున) మృతి చెందడం, 53 మంది అస్వస్థతకు గురైన ఘోర ఘటనపై జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ ఎన్ సి ఎస్టీ స్పందించి, 15 రోజుల్లోగా నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్, వైద్య శాఖ కార్యద ర్శికి నోటీసులు జారీ చేసినట్లు ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను తెలిపారు. ఘటన జరిగి ఇన్ని రోజులు గడుస్తున్నా బాధ్యులపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం, బాధితులకు న్యాయం చేయకపోవడం దారుణమన్నారు. గొల్లగుప్ప గ్రామం గౌరీదేవిపేట పీహెచ్‌సీ పరిధిలోకి వస్తుందని, కానీ మెడికల్ క్యాంప్ పెట్టిన రోజు అక్కడి వైద్యాధికారి అసలు హాజరుకాలేదని ఆయన బయటపెట్టారు. డాక్టర్ లేకుండానే కింది స్థాయి సిబ్బంది అవగాహన రాహిత్యంతో మోతాదుకు మించి మాత్రలు ఇవ్వడం వల్లే చిన్నారి మరణించి ందని, ఈ హత్యకు గౌరీదేవిపేట వైద్యాధికారే పూర్తి బాధ్యత వహించాలని, ఆమెపై తక్షణమే హత్య కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘోరానికి రెండు రోజుల ముందే పద్దం రోజా అనే 10 ఏళ్ల బాలిక మలేరియాతో మృతి చెందినా, ఆ విషయాన్ని తొక్కిపెట్టి వేరే కారణాలతో చనిపోయినట్లు చిత్రీకరించడం వెనుక జిల్లా వైద్యాధికారి, గౌరీదేవిపేట డాక్టర్ల కుట్ర ఉందనడానికి ఆధారాలు ఉన్నాయని కుంజ శ్రీను ఆరోపించారు. గౌరీదేవిపేట పీహెచ్‌సీ పరిధిలో ఇంత పెద్ద ప్రమాదం జరిగితే, వైద్యాధికారి సంఘటన స్థలానికి వెళ్లకుండా లక్ష్మీపురం పీహెచ్‌సీ పరిధిలో తనిఖీలు చేయ డం విడ్డూరంగా, హాస్యాస్పదంగా ఉందన్నా రు. గతంలో జిల్లా కలెక్టర్ నిర్లక్ష్యంగా వ్యవ హరించిన వైద్య సిబ్బందిని రక్షించేందుకు, మృతి చెందిన చిన్నారికి గుండెజబ్బు లేదా జెనెటిక్ సమస్యలు ఉండొచ్చంటూ తప్పుడు ప్రచారంతో ప్రెస్ మీట్ పెట్టడాన్ని ఆదివాసీ సంక్షేమ పరిషత్ తీవ్రంగా ఖండిస్తోందన్నా రు. ఈ మొత్తం వ్యవహారంపై జిల్లా కలెక్టర్ తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జాతీయ ఎస్టీ కమిషన్ జారీ చేసిన నోటీసులకు జిల్లా యంత్రాంగం ఎలాంటి సమాధానం ఇస్తుందో వేచి చూస్తు న్నామని, అధికారుల బాధ్యతారాహిత్యంపై ఆదివాసీల తరఫున అవసరమైతే ఉన్నత నాయకత్వంతో కలిసి హైకోర్టును ఆశ్రయిస్తామని కుంజ శ్రీను హెచ్చరించారు. అభం శుభం తెలియని అమాయక ఆదివాసీ బిడ్డల ప్రాణాలను బలిగొన్న వారిని చట్టం ముందు నిలబెట్టే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు.

# డాక్టర్ అందుకున్న అవ్వాలా మహేష్ కుమార్



**నల్లగొండ- సెప్టెంబర్ 10 (సత్యనిష్ట):** నల్గొండ మండలం కంచనపల్లి గ్రామానికి చెందిన అల్వాల మహేష్ కుమార్ ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన స్నాతకోత్సవంలో డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ లో గ్రిడ్‌కు అనుసంధానమైన సౌర/పవన విద్యుత్ వనరులు మరియు ఎలక్ట్రిక్ వాహనాలను ఉపయోగించి విద్యుత్ నిర్వహణను మెరుగుపరచడం, అలాగే విద్యుత్ నాణ్యతను పెంచడం కోసం యు పి క్యూ సి మేథో నియంత్రణ విధానం పైన చేసిన కృషికి గాను తనకి తనకి డాక్టరేట్ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా చేతుల మీదుగా అందజేసినట్లు తెలిపారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో సుఖ్దేవ్సావో గైడెన్స్‌లో ఈ సబ్జెక్ట్ పైన కృషి చేసినట్లు తెలిపారు.

# యశోద హాస్పిటల్‌లో యూరాలజీ, ఆండ్రాలజీ, రీనల్ ట్రాన్స్‌ప్లాంట్ చికిత్సలు

- **యశోదలో ఆధునిక వైద్య సదుపాయాలు**
- **డాక్టర్ మధుసూదన్ రెడ్డి**




**నల్లగొండ- సెప్టెంబర్ 10 (సత్య నిష్ట)**

"యశోద హాస్పిటల్స్ సోమాజిగూడలో యూరాలజీ, ఆండ్రాలజీ రీనల్ ట్రాన్స్‌ప్లాంట్ విభాగాల ద్వారా ఆధునిక వైద్య సదుపాయాలు, అనుభవజ్ఞులైన నిపుణుల సేవలు మరియు రోగి కేంద్రిత చికిత్సను అందిస్తున్నామని యూరాలజీ అండ్ ఆండ్రాలజీ స్పెషలిస్ట్ మధుసూదన్ రెడ్డి తెలిపారు. జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వర ఫ్యామిలీ రెస్టారెంట్లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కిడ్నీ మరియు యూరినరీ స్టోన్స్, ప్రోస్టేట్ సమస్యలు, మూత్ర మార్గ ఇన్ఫెక్షన్లు, మూత్రం ఆగిపోవడం వంటి సాధారణ సమస్యల నుంచి క్లిష్టమైన యూరాలజీ పరిస్థితుల వరకు ప్రతి రోగికి అవసరమైన పరీక్షలు, సరైన వైద్య సలహా మరియు వ్యక్తిగతీకరించిన చికిత్సను అందిస్తున్నాము. అత్యాధునిక లేజర్ మరియు ఎండోయూరాలజీ విధానాలతో స్టోన్ చికిత్సలు, అలాగే ప్రోస్టేట్ సమస్యలకు మినిమల్లీ ఇన్వేసివ్ మరియు ఎండోస్కోపిక్ చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. వీటి ద్వారా అవసరమైన సందర్భాల్లో తక్కువ కోతలు, తక్కువ నొప్పి మరియు వేగవంతమైన కోలుకునే అవకాశాలను కల్పించడమే మా లక్ష్యం. యూరో-ఆంకాలజీ విభాగంలో కిడ్నీ, మూత్రాశయం, ప్రోస్టేట్ మరియు ఇతర యూరినరీ క్యాన్సర్లకు ఆధునిక శస్త్రచికిత్సా విధానాలు అందిస్తున్నాము. ముఖ్యంగా రోబోటిక్ యూరో-ఆంకాలజీ సర్జరీలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నాము. ప్రస్తుతం నెలకు సుమారు 10 రోబోటిక్ యూరో-ఆంకాలజీ శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నాము. ప్రతి కేసులో రోగి ఆరోగ్య పరిస్థితి, వ్యాధి దశ మరియు వ్యక్తిగత అవసరాలను పరిగణనలోకి తీసుకుని చికిత్సా ప్రణాళిక రూపొందిస్తాము. ఆండ్రాలజీ విభాగంలో పురుషుల వంధ్యత్వం, అంగస్తంభన సమస్యలు, పురుషుల లైంగిక ఆరోగ్య సమస్యలు మరియు ఇతర పురుషుల ఆరోగ్య సమస్యలకు గోప్యత, గౌరవం మరియు సున్నితమైన వైద్య విధానంతో సమగ్ర చికిత్స అందిస్తున్నాము.రీనల్ ట్రాన్స్‌ప్లాంట్ విభాగంలో డోనర్ మూల్యాంకనం, లాపరోస్కోపిక్ డోనర్ నెఫ్రెక్టమీ మరియు కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ వంటి సేవలను సమగ్రంగా అందిస్తున్నాము. ప్రస్తుతం నెలకు సుమారు 5 కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్లు, అత్యుత్తమ వైద్య ఫలితాలను లక్ష్యంగా చేసుకుని నిర్వహిస్తున్నాము. ట్రాన్స్‌ప్లాంట్‌కు ముందు మూల్యాంకనం నుంచి శస్త్రచికిత్స అనంతర పర్యవేక్షణ వరకు రోగి మరియు కుటుంబ సభ్యులకు అవసరమైన మార్గదర్శకత్వం అందిస్తాము. అత్యాధునిక టెక్నాలజీ, అనుభవజ్ఞులైన మల్టీడిసిప్లినరీ టీమ్, సమగ్ర వైద్య సదుపాయాలు మరియు రోగి కేంద్రిత విధానంతో, ప్రతి రోగికి సురక్షితమైన, పారదర్శకమైన మరియు వ్యక్తిగతీకరించిన చికిత్స అందించడం మా లక్ష్యం.యూరాలజీ, ఆండ్రాలజీ లేదా కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్‌కు సంబంధించిన ఏదైనా సమస్యను నిర్లక్ష్యం చేయకుండా, సరైన సమయంలో నిపుణుల సలహా తీసుకోవడం చాలా ముఖ్యం. ముందస్తు నిర్ధారణ మరియు సరైన చికిత్స అనేక సమస్యలను సమర్థవంతంగా నియంత్రించడంలో సహాయపడుతుంది. మీకు లేదా మీ కుటుంబ సభ్యులకు యూరాలజీ, ఆండ్రాలజీ లేదా కిడ్నీ సంబంధిత సమస్యలు ఉంటే, యశోద హాస్పిటల్స్ సోమాజిగూడలోని నిపుణుల బృందాన్ని సంప్రదించి అపాయింట్‌మెంట్ బుక్ చేసుకోండి. సరైన నిర్ధారణ మరియు మీకు అనుకూలమైన చికిత్సా ప్రణాళిక కోసం ఈరోజే నిపుణుల సంప్రదింపును పొందండి." ఈ సమావేశంలో హాస్పిటల్ మేనేజర్ ఉమేష్ అసిస్టెంట్ మేనేజర్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## అరెస్టులతో విద్యార్థులకు ఇచ్చిన హామీల నుంచి తప్పించుకోలేరు

- **ముందస్తు అరెస్టుల పేరుతో టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో నిర్బంధం**
- **బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మరబోయిన నాగార్జున ముదిరాజ్**



**నల్గొండ-సత్యనిష్ట** :రాష్ట్రంలో బీఆర్ఎస్వీ ఎలాంటి నిరసనలకు పిలుపునివ్వకున్నా విద్యార్థి నాయకులకు బయపడి ముందస్తు అరెస్టుల పేరుతో నిర్బంధించడం సిగ్గుచేటని బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మరబోయిన నాగార్జున మండిపడ్డారు. ఈ సందర్భంగా బొమ్మరబోయిన నాగార్జున మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అక్రమంగా అరెస్టు చేసిన బీఆర్ఎస్వీ నాయకులను తక్షణమే విడుదల చేయాలని, విద్యాశాఖను తనవద్దే ఉంచుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలేని చేతగాని సీఎం రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

## జయమ్మకు నివాళులు అర్పించిన పున్నమి అంజయ్య



**నల్లగొండ - సెప్టెంబర్ 10( సత్య నిష్ఠ ):** ప్రముఖ కవి రచయిత నల్లగొండ జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి పున్నమి అంజయ్య చెల్లెలు హాలియాకు చెందిన చెరుపల్లి జయమ్మ (విద్యా కమిటీ మాజీ చైర్మన్ చెరుపల్లి కృష్ణయ్య భార్య ) అనారోగ్యంతో అకాల మరణం చెందారు. గురువారం వారి స్వగృహంలో దివంగత జయమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పున్నమి అంజయ్య సిలివేరు కళాపీఠం అధ్యక్షులు సిలివేరు లింగమూర్తి హాలియా ప్రభుత్వ డిగ్రీ కళాశాల రాజనీతి శాస్త్ర అధ్యాపకులు కవి కొండ కృష్ణ ,ప్రభుత్వ ఉన్నత పాఠశాల అధ్యాపకులు ఎల్ అంజయ్య , జయమ్మ, కుటుంబ సభ్యులు వెంకమ్మ ,వీరేశ దంపతులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి చిరస్మరణీయం

- **చాకలి ఐలమ్మ స్ఫూర్తితో బీసీ సీఎం కోసం ఉద్యమించాలి**
- **బీసీ జేపీసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్**



**హైదరాబాద్ -సెప్టెంబర్ 10 ( సత్య నిష్ట):** వీరనారి చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం వీరనారి చాకలి ఐలమ్మ భూస్వామ్య పెట్టుబడిదారుల తో ఆమె చేసిన పోరాటం ఎంతో గొప్పదని అన్నారు.నాటి సామాజిక్ , ఆర్థిక్ అసమానతలకు వ్యతిరేకంగా ఆమె ధైర్యంగా పోరాడి అణగారిన వర్గాల్లో చైతన్యం నింపారని పేర్కొన్నారు.చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని, ఆమె ఆశయాలను కొనసాగిస్తూ సామాజిక న్యాయం, సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.చాకలి ఐలమ్మ త్యాగాలు, పోరాటాలు తెలంగాణ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని ఆయన అన్నారు. ఆమె స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలో బీసీ ముఖ్యమంత్రి కోసం పోరాడాలని లింగం గౌడ్ పిలుపునిచ్చారు.